



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 13 జూన్ 2025


## అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం

# పేదలు ఆందోళన చెందవద్దు

**-చిన్న శంకరంపేట మండలం లో 420 మందికి మంజూరు పత్రాలు అందజేసిన**

**: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

చిన్న శంకరంపేట మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారి గా ఇండ్లు మంజూరు చేస్తానని ఎవరు ఆందోళన చెందవద్దని మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ని రాదేశ్యా మ్ ఫంక్షన్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన 420 లబ్ధిదారులకు ఎమ్మెల్యే రోహిత్ రావు మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాతే మెదక్ నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూర్రైనవని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఒకలాగా చేసే పద్ధతి మా ప్రభుత్వానికి కాదని ,మీ ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని లాగా ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.చెప్పిన విధంగానే అభివృద్ధి సంక్షేమ సేవా కార్యక్రమాలు చేపట్టి మెదక్ నియోజకవర్గాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యా ,వైద్యం ప్రదాన అజెండాగా చేసుకునే పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించెందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో రామాయంపేటలో 25 ఎకరాలలో 200 కోట్ల రూపాయలు వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించుకునే విధంగా చర్యలు



చేపడుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలోగృహా నిర్మాణ శాఖ జిల్లా పీడీ మాణిక్యం, అధికార్లు సిబ్బంది మండల పరిషత్ అధికారులు సిబ్బంది ఇతర ప్రజాప్రతినిధులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ ఇతర నాయకులు ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డికి నూతన కలెక్టర్

### క్రాంతి బదిలీ... ప్రావీణ్య పోస్టింగ్



సంగారెడ్డి మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో కొత్తగా పి. ప్రావీణ్య నియమితులయ్యారు. ప్రస్తుతానికి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రావీణ్య 2016 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి. వల్లూరి క్రాంతిని ప్రభుత్వం టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ)గా బదిలీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు చోటుచేసుకున్నాయి. మొత్తం 36 మంది అధికారుల బదిలీకి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే క్రాంతి వల్లూరు బదిలీ అయ్యారు.

ఐఏఎస్ అధికారుల బదిలీలు అధికార వర్గాల్లోపాటు, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సంగారెడ్డి జిల్లాకు కొత్త కలెక్టర్‌గా వస్తున్న పి. ప్రావీణ్యకు పలు విభాగాల్లో పని చేసిన అనుభవం ఉంది.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న

### : ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి






మిగతా 8లో


## ప్రాజెక్టుల వద్ద సెల్ఫీల కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దు...



- కొండపోచమ్మ సాగర్ పరిసర ప్రాంతాలను సందర్శించి ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ప్లెక్సీలు ఏర్పాటు
- ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి
- ఈత సరదా విషాదంగా మారకుండా చూసుకోవాలి
- పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులదే
- పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేరు
- ప్రతి శని, ఆదివారం కూడా ప్రాజెక్టు వద్ద పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం : గజ్వేల్ ఏసిపి నర్సింలు


మిగతా 5లో


## యదేచ్ఛగా పరిశమ్రల రసాయన వ్యర్థ జలాలు విడుదల

- వీర్- కేమి ఆరోమాటిక్స్ ప్రై లిమిటెడ్ యూనిట్ 2 ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్వాకం
- పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్
- చారవాణి ద్వారా ఫిర్యాదు చేసిన పట్టించుకోని పిసిబి ఈ ఈ




మిగతా 4లో

# స్థానిక సంస్థల ఎన్నికల పోటీకి భాజపా నేతలు

**– బిజెపికి ఆదరణ పెరగడంతో**

**– నాయకుల్లో చిగురిస్తున్న ఆశలు**

కొండాపూర్ మేజర్ న్యూస్ : లోకసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఎంపీగా గెలవడంతో కొండాపూర్ మండల పరిధిలో ఎన్నడు లేని విధంగా బిజెపి పార్టీకి ప్రజలు ఓటు వేయడంతో మండల నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికలపై ఆశలు చిగురిస్తున్నాయి. జెడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచుల ఎన్నికలకు ఆశావాహులు పోటీకి సిద్ధమవుతున్నరు. జెడ్పిటిసి జనరల్ వస్తే పార్టీ సీనియర్ నాయకుడు హనుమంత్ రెడ్డి పోటీకి సిద్ధంగా ఉన్నారు. 1989 నుండి పార్టీలో ఉంటూ పార్టీకి సేవ చేస్తున్నారు గుంతపల్లి గ్రామానికి ఒకసారి సర్పంచ్ గా పనిచేశారు. ఒకసారి ఎంపీటీసీగా కూడా పోటీ చేశారు. గత జడ్పిటిసి ఎన్నికలు బిజెపి తరఫున పోటీ చేశారు. పార్టీ ఏది ఆదేశిస్తే అది పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరు పోటీకి ముందు రాకపోయినా తాను ఏ ఎన్నికల్లోనైనా పోటీ చేసి పార్టీ కోసం పని చేశారు ఈసారి జెడ్పిటిసి జనరల్ వస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మాజీ ఎంపీపీ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే తన కుమారుని జెడ్పిటిసిగా పోటీ చేయించాలనె ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ వస్తే మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లేశం యాదవ్ పోటీ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన ఆకుల సాయికుమార్ పోటీకి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసినీ సమాచార గతంలో పార్టీ ప్రెసిడెంట్ గా పని చేసిన అనుభవం యువకునిగా పార్టీ కార్యక్రమాలలో ఉత్సాహంగా పనిచేస్తున్నాడు. ఎస్సీ రిజర్వేషన్ వస్తే కొండాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎల్లయ్య పోటీకి సిద్ధమయ్యారు. గతంలో మండల పార్టీ అధ్యక్షునిగా ప్రస్తుతం జిల్లా కార్యవర్గ సభ్యునిగా పార్టీ కోసం నిరంతరం సైనికునిగా పనిచేస్తున్న ఎల్లయ్య అదృష్టాన్ని పరీక్షించేందుకు సిద్ధంగా ఉన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీని ప్రధాన ప్రత్యక్ష బి ఆర్ ఎస్ పార్టీని ఎదుర్కొని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఏ మేరకు పోటీని ఇస్తుందో ఎన్నికలు వచ్చే వరకు వేచి చూడాలి.

## మారేపల్లి మాజీ సర్పంచ్ పుట్టినరోజు వేడుకలు



కొండాపూర్ మేజర్ న్యూస్ : మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్ పుట్టినరోజు వేడుకలను గ్రామ యువతతో కలిసి ఘనంగా నిర్వహించారు. యువకులు అయిన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం రాంపూర్ తాండాలోని భవానీ మాత ఆలయంలో తాండవాసులతో కలిసి దర్శనం చేసుకొని ఆశీర్వాదం తీసుకున్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా గ్రామస్తులు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని భవానీ మాత్రం కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి యువకులు రాంపూర్ వాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే మెరుగైన విద్య...

# : జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్...



పాపన్నపేట మేజర్ న్యూస్ : అన్ని రకాల సౌకర్యాలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం, సుశిక్షులైన ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతున్న ప్రభుత్వ బడుల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. ఆయన గురువారం రోజు మండల పరిధిలోని గాజుల గూడెం పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు ,అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందన్నారు, గాజుల గూడెం ప్రధానోపాధ్యాయులు సాయి శ్రీ పాఠశాల అభివృద్ధికి యేనలేని కృషి చేస్తున్నారని అభినందించారు. ఆ పాఠశాలలో ఏర్పాటుచేసిన కిచెన్ గార్డెన్ ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తుల కృషితోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సాధ్యమవుతుందని అందుకు గ్రామస్తులు సహకరించాల్సిందిగా డిఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి సిరి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,వేణు గోపాల్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం



గజ్వేల్, మేజర్ న్యూస్ : ములుగు మండలంలోని కొత్తూరు గ్రామంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి మోడీ పిలుపు మేరకు గ్రామ కార్యకర్తలతో అమ్మ పేరుతో మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల సంకల్పం సాకారంతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు అని తెలిపారు. అనంతరం కార్యకర్తలతో కలిసి గ్రామంలో పూర్తిగా శిథిలమైపోయిన అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే లక్ష్మణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నక్క హరిక్రిష్ణ, మండల సెక్రెటరీ జోగని అరుణ్ కుమార్, శక్తి కేంద్ర ప్రముఖ కుమ్మరి ప్రసాద్, కార్యక్రమాలు కన్వీనర్ ఉప్పల అర్విన్, కార్యకర్తలు సుధాకర్, లక్ష్మణ్, నర్సింలు, శివకుమార్, మహేష్, ప్రవీణ్, సురేష్, వినోద్, ఆనంద్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు నీడ కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..

**-కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి**




బెజ్జంకి,మేజర్ న్యూస్: ఇచ్చిన మాట ప్రకారం గూడు లేని నిరుపేదలకు నీడ కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చిలుక అనుష తో కలిసి ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి వేగంగా పూర్తి చేసుకోవాలని రత్నాకర్ రెడ్డి సూచించారు.ఏఎంసీ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖాధ్యక్షుడు రెడ్డి రామకృష్ణారెడ్డి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండలంలో పునః ప్రారంభంమైన ప్రభుత్వ పాఠశాలలు



కౌడిపల్లి మేజర్ న్యూస్:కౌడిపల్లి మండలం కేంద్రంలో గురువారం నాడు అన్ని ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అయ్యాయి. కాగా విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కౌడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహానికి పూజ కార్యక్రమం మండల ఎంఈఓ బాలరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు మరియు యూనిపామ్స్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం చిలుముల సుహాసిని రెడ్డి నీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ జగన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



గజ్వేల్, మేజర్ న్యూస్ : ఇంటింటా 100 రోజుల కార్యక్రమాలో భాగంగా గురువారం కమీషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో పిడిచెడ్ రోడ్ లో గల వి మార్ట్ దగ్గర నాలను క్లిన్ చేయించడం అదేవిధముగా పట్టణములోని వార్డులలో జరుగుతున్న క్లినింగ్ పనులను పరిశీలించడం జరిగింది. అనంతరం పట్టణంలోని నూతన సి సి రోడ్డులను పరిశీలించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఏఈఈ, మేనేజర్, సానిటరీ ఇన్స్పెక్టర్, కార్యాలయ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## సంగారెడ్డి బైపాస్‌లో 'మణి న్యూరో & డయాబేటిక్ హాస్పిటల్' ప్రారంభం

**– ఉచిత వైద్య శిబిరం, మందుల పంపిణీతో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహణ**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి బైపాస్ రోడ్డులో, ఎల్ఐసి కార్యాలయానికి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'మణి న్యూరో & డయాబేటిక్ హాస్పిటల్' బుధవారం నాడు బ్రహ్మశ్రీ డా. మహేశ్వర శర్మ సిద్ధాంతి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము సాహితి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. మహేశ్వర శర్మ మాట్లాడుతూ, "సంగారెడ్డి ప్రజలకు సాహితి రాము చేస్తున్న సేవలు అభినందనీయం. న్యూరో మరియు డయాబేటిక్ సమస్యలకు ఆధునిక చికిత్స అందించేందుకు నిష్ణాతులైన వైద్య బృందంతో కూడిన ఈ హాస్పిటల్ ప్రారంభించడం హర్షణీయమైన విషయం" అని అన్నారు. ప్రారంభోత్సవ వేడుకలో యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు మాట్లాడుతూ, "డా. పవన్ కుమార్, డా. శ్రీనివాస్ లాంటి అనుభవజ్ఞులైన వైద్యులతో మణి హాస్పిటల్ ప్రారంభించడం ఎంతో అవసరమైన మరియు సకాలంలో తీసుకున్న ముందడుగు" అని పేర్కొన్నారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు, అవసరమైన రోగులకు ఉచిత మందుల పంపిణీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ రాము సాహితి, వైద్యులు డా. పవన్ కుమార్, డా. శ్రీనివాస్, హాస్పిటల్ సిబ్బంది, విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# భూభారతి రెవెన్యూ సదస్సు రైతులు సద్వినియోగం వేసుకోవాలి

## - భూభారతి రెవెన్యూ సదస్సు ప్రజలకు ఎంతో మేలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని రాయిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య హాజరై ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూ సమస్యల్ని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు, ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి భూ సమస్యలు ఈ చట్టం ద్వారా సులువుగా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి రెవెన్యూ సదస్సులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్ రెవెన్యూ. సిబ్బంది ,నాయకులు రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ చైర్మెన్ సతీష్ కులకర్ణి,రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్ ,రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్,ధనుంజయ్ పటేల్ గ్రామ-స్తులు తదితరులు పాల్గొన్నారు

# బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం - కర్చల్ గ్రామాలలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని గురువారం నాడు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈయొక్క కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు,విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు తెరువక ముందే ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు పంపిణీ చేసిందన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుతూ బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు,అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతతోపాటు కల్పించే మౌలిక వసతులు తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలన్నారు ఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల ఎంఈఓ మనయ్య , ఎంపీడీవో ఎమ్ ఎమ్ షరీఫ్, పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, మరియు రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు,రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్, శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ చైర్మన్ సతీష్ కులకర్ణి వైస్ చైర్మన్ భీమన్న,



రాయికోడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కేదార్ నాధ్ పటేల్,యువ నాయకులు రాజు కురుమ శ్రీ వీరబద్రేశ్వర టెంపుల్ మెంబర్ కృష్ణవేణి - వీరేశం,సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్,సీనియర్ నాయకులు మొహమ్మద్ రఫిక్ మియా,జాని,రాజు, మహంకాళి,బాబు,విఠల్,శివకుమార్, అంగన్ వాడీ సిబ్బంది,గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ మాట అంగన్వాడి బాట ప్రతి ఒక చిన్నారిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలి

## -సిరూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు ఉన్న చిన్నారులను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని అంగన్వాడి టిచార్ లలితాంజలి బుధవారం నాడు సిరూర్ గ్రామంలో ఇంటింటి అంగన్వాడి బాట గ్రామ ప్రజలతో ప్రచారం నిర్వహించారు అమ్మ ఒడి అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిరూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడుతూ చిన్నారులను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి భవిష్యత్తును చూపాలని చిన్నారులకు ఓనమాలు అర్థమయ్యే విధంగా నేర్పిస్తామన్నారు మరియు సమతుల్య పౌష్టికాహారాన్ని గుడ్లు ఉచితంగా



అందిస్తామని పలు సూచనలు కల్పించారు ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లలితాంజలి , ఆయా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు

మెదక్ జిల్లా కౌల్చారం మండలం గ్రామం కౌల్చారం లోలబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ సంబంధించిన పత్రాలను అందజేయడం జరిగింది బడుగు బలహీన వర్గల అభివృద్ధి కొసం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాలు లబ్ధిదారులకు గురువారం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చారం గ్రామానికి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేయడం జరిగింది లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేసారు నర్సాపూర్ కాంసెన్సీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మండలం లొ అన్ని గ్రామాలను అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తున్న ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ కౌల్చారం గ్రామ సెక్రెటరీ అంజయ్య మండల జనరల్ సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ



సెల్ అధ్యక్షులు అక్రమ్ డాక్టర్ బాలరాజు ఆశన్న గారి శ్రీశైలం కౌల్చారం గ్రామం లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సు లో 903 దరఖాస్తుల స్వీకరణ

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల వ్యాప్తంగా భూభారతి రెవెన్యూ సదస్సులో 903 దరఖాస్తులు వచ్చాయని తాహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టినటువంటి భూ భారతి రెవెన్యూ సదస్సుకు గ్రామాలలో మంచి ఆదరణ వచ్చిందని భూ సమస్యలపై ఆర్జీలు పెట్టుకున్న రైతుల సమస్యలను క్రమక్రమంగా వారి సమస్యలను పై అధికారులకు నివేదిక పంపించి భూ సమస్యలు పరిష్కరించేందు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రమేష్, ఆర్ ఐ లు ఇమాద్,ప్రీతి,తహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్,జూనియర్ అసిస్టెంట్ రమేష్,కార్యదర్శి నర్సింలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,వై వెంకటేశం,ఆపరేటర్లు రాజు, కరుణాకర్,కళ్యాణ్, శివ, నర్సింలు, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన అధికారులు నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని దర్మపూర్ గ్రామంలో బుధవారం నాడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో కార్యక్రమంలో ధర్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ పాటిల్ ,హౌసింగ్ ఏఈ సౌమ్య , గ్రామపంచాయతీ సెక్రటరీలు ఖదీర్ ,,గోపి కృష్ణ,హనుమంతు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాంత కుమార్ ,నాయకులు వెంకట్ రెడ్డి, ఉస్మాన్, ఖజా మియా, మల్లేశం, వాహెదలి, చాంద్ సాబ్,మహేష్, ప్రకాష్, బసవరాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



రామాయంపేట మేజర్ న్యూస్: మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్యాంపు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. గ్రామంలో బీపీ, షుగర్, బ్లడ్ టెస్ట్ ఇతర పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 65 మంది గ్రామస్తులు ఓపి చేయించుకోగా ఐపీ కి 20 మందిని పంపించడం జరిగిందన్నారు. హాస్పిటల్లో ఉచిత వైద్యంతో పాటు ఉచిత భోజన సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. క్యాంపు ద్వారా అడ్మిషన్ అయిన పేషెంట్లకు సిటీ, ఇమ్మారై స్కానింగ్లు ఉచితంగా చేయబడును పేర్కొన్నారు. 24గంటలు వైద్యులు ఎల్లవేళలా పేషెంట్లను పరి శీలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సునీత, ప్రేమలతో ఉన్నారు.

# కాలనీలో దోమల నివారణకు చర్యలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో కమిషనర్ పి.మధు సుధన్ రెడ్డి ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ దోమల నివారణ చర్యలో భాగంగా ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటి చుట్టుపక్కల బహిరంగ ప్రదేశాలు ఖాళీ ప్రదేశాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా స్థానికులు సహకరించాలని సూచించారు. దోమల నివారణకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మా పాపకు అంగన్‌వాడీ కిట్‌లోని కథలను చెబుతున్నా

◆ అంగన్‌వాడీలో నాణ్యమైన విద్య, భోజనం ◆ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ◆ నేరడిగుంటలో'అమ్మమాట-అంగన్‌వాడి బాట'



అందోల్ మేజర్ న్యూస్: మా పాపకు అంగన్‌వాడీ కిట్‌లోని బుక్‌లో కథలను చెబుతున్నానని, మీరు కూడా అంగన్వాడీ లో మీ పిల్లలను చేర్పించండి అంటూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'అమ్మమాట-అంగన్ వాడీ బాట' కార్యక్రమాన్ని గురువారం అందోలు మండల పరిధిలోని నేరడిగుంట గ్రామంలో వేర్వురుగా నిర్వహించిన **'అమ్మమాట-అంగన్‌వాడీ బాట',** బడిబాట కార్యక్రమాలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలో నాణ్యమైన విద్య, భోజనం ఉంటుందని, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా నాణ్యమైన విద్యనందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. చిన్నారులకు అర్థమయ్యే విధంగా ఆడిస్తూ...పాడిస్తూ విద్యబోధన జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కిట్‌ను అందిస్తున్నామని, అందులో చిన్న పిల్లలకు అర్థమయ్యే రితీలో వారిలో జ్ఞానాన్ని పెంపొందించేందుకు కథల పుస్తకాలను ప్రభుత్వ అందిస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మెరుగైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని, కేంద్రానికి వచ్చే చిన్నారులతో పాటు గర్భిణీలకు, బాలింతలకు న్యూట్రీషన్ స్నాక్స్‌ను అందిస్తున్నామని ఆమె తెలిపారు. బాలమృతం ప్యాకేట్‌లను కూడా రెగ్యులర్‌గా ఇస్తున్నామన్నారు. అంగన్ వాడీ కేంద్రాల సేవలను మహిళ సమాఖ్య సంఘాల వారు ప్రజలకు వివరించి, అంగన్ వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి లలిత కుమారి, ఆర్‌డీవో పాండు, జోగిపేట సీడీపీవో ప్రియాంక, సూపర్ వైజర్ సంగీతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**-ఐదేళ్లు నిండితే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి:** ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. నేరడిగుంటలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్‌లను ఆమె పంపిణీ చేశారు. ఐదేళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలలో



చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నామని, పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్వాలీటీ విద్యనందించేందుకు ఉపాధ్యాయులను నియమిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో పాండు, ఎంఈవో కృష్ణ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా పరిశ్రమల రసాయన వ్యర్థ జలాలు విడుదల

◆ వీర్- కేమి ఆరోమాటిక్స్ ప్రై లిమిటెడ్ యూనిట్ ౨ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్వాకం ◆ పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ ◆ చారవాణి ద్వారా ఫిర్యాదు చేసిన పట్టించుకోని పిసిబి ఈ ఈ






జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పారిశ్రామిక వాడలోని వీర్- కెమీ ఆరోమెటిక్స్ యూనిట్ 2 ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యదేచ్ఛగా



ప్రధాన కాలువలోకి, బహిరంగ ప్రదేశాల్లోకి రసాయన వ్యర్థ జలాలను విడుదల చేస్తూ రైతులకు, స్థానిక ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నయని స్థానికులు పిసిబి అధికారులకు చారవాణి ద్వారా ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసిన పిసిబి అధికారులకు చరవాణితో సమాచారం ఇచ్చిన స్పందించలేరని స్థానిక ప్రజలు తెలిపారు. మరోసారి నేరుగా పిసిబి కార్యాలయానికి వెళ్లి వ్యర్థ రసాయనాల విడుదలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన స్థానిక పీసీబీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్ధమని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పిసిబి అధికారి ఈ ఈ కుమార్ పాఠక్ ను కలిసి పరిశ్రమలు విడుదల చేస్తున్న రసాయన వ్యర్థ జలాలతో తీవ్ర ఇబ్బందులు భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని స్థానిక ప్రజలు, రైతులు నష్టపోతున్నారని స్థానిక ప్రజలు పలుమార్లు విన్నవించారు ఆయన నిమ్మకు నీరెత్తినట్టు పిసిబి అధికారులు ప్రవర్తిస్తున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థ జలాలు విడుదల చేస్తున్న పరిశ్రమపై తగువిధంగా కట్టిన చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని, భూగర్భ జలాలు కలుషితమావకుండా చూడాల్సిన బాధ్యత పిసిబి అధికారులకు ఉందని స్థానికులు డిమాండ్ చేశారు. రసాయన వ్యర్థ జలాలు పారుతున్న ప్రదేశాలను పిసిబి అధికారులు పరిశీలించి పరిశ్రమపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

# నవోదయ స్కూల్ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో అశోక్ చక్రవర్తి





నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో నవోదయ స్కూల్ కోసము బాచేపల్లి గ్రామ శివారులోని 178 సర్వేనెంబర్ లో గల స్థలాన్ని గురువారం పరిశీలిస్తున్న ఆర్డీవో అశోక్ చక్రవర్తి నిజాంపేట్ తహసిల్దార్ నాగజ్యోతి ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణ జల శంకర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు డోకా లేదు

**- పనికి సత్ఫలితము వచ్చినప్పుడే నిజమైన సంతృప్తి, సార్ధకత**

**: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్ధిపేటమేజర్ న్యూస్: ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు డోకా లేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గురువారం నారాయణ రావు పేట మండలం గోపులా పూర్ లో మాజీ ఎంపీపీ రైతు బాలకృష్ణ అయిల్ ఫామ్ తోట లో తొలి గెలల కొత కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనికి సత్ఫలితమే వచ్చినప్పుడే నిజమైన సంతృప్తి సార్ధకత అన్నారు. సిద్దిపేట రైతుల్లో నమ్మకం స్థిర మైన ఆదాయం కొరకే అయిల్ ఫామ్ సాగు కండ్ల ముందు రైతులు పలితాలు అనుభవిస్తుంటే ఒకవైపు సంతోషము కలుగుతుంది మరోవైపు నా కల నిజమైంది అన్నారు. ఆయిల్ పామ్ డొక లేని పంట. భారత దేశంలో ఎక్కడ లేని ఆయిల్ పామ్ ప్యాక్టరీ నీ నర్మీట లో 350కోట్ల తో నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు రాళ్ల వాన వరం చీడపీడల బాధ లేదు. అశ్వారావుపేట లో రైతుల తరహాలో సిద్దిపేట రైతులు అభివృద్ధి చెందాలని నా కోరిక. ఈ పంటకు చాలా సబ్సిడీలు ఉన్నాయి. రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పంట సుమారు 30ఏండ్ల వరకు ఉంటుంది ఆదాయం కూడా పెరుగుతుంది.

ఆయిల్ పామ్ సాగు వల్ల ఉద్యోగి జీవితం తరహాలో 30 ఏండ్ల పాటు ఆదాయం వస్తుంది. కేంద్ర ప్రభుత్వం రిఫైనరీలకు కొమ్ము కాస్తుందా రైతులకు కొమ్ము కాస్తుందా చెప్పాలి. కేంద్రం ఏడాదిలో లక్షా కోట్ల నూనె గింజలను ఇతర దేశాల నుండి కొనుగోలు చేస్తోంది. కాంగ్రెస్ వచ్చాక ఆయిల్ పామ్ పంటను పట్టించుకోవడం లేదు బిఆర్ఎస్ హయాంలోనే సాగు పెరిగింది. వరిపంట వేస్తే రెండు పంటలకు 50వేలు వస్తే ఆయిల్ పామ్ సాగు వల్ల లక్ష 50 వేల లాభం వస్తుంది. పదవులు ఉంటాయి పోతాయి రైతులకు సేవ చేయడం అనేది చరిత్రలో శాశ్వతంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైతులు తదితరు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల వద్ద సెల్ఫీల కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దు...

- కొండపోచమ్మ సాగర్ పరిసర ప్రాంతాలను సందర్శించి ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ప్లెక్సీలు ఏర్పాటు
- ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి
- ఈత సరదా విషాదంగా మారకుండా చూసుకోవాలి
- పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులదే
- పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేరు
- ప్రతి శని, ఆదివారం కూడా ప్రాజెక్టు వద్ద పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం : గజ్వేల్ ఏసిపి నర్సింలు



గజ్వేల్, మేజర్ న్యూస్: ప్రాజెక్టుల వద్దకు వెళ్లి లోతు తెలియకుండా ఫోటోల కోసం సెల్ఫీల కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవద్దు అని గజ్వేల్ ఏసిపి నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా కొండపోచమ్మ సాగర్ పరిసర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సింలు మాట్లాడుతూ.. ప్రాజెక్టుల, చెరువులలో కుంటలలో, వాగులలో సరదా కోసం ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని చెప్పారు. ఈత నేర్పించాలని ఉద్దేశం ఉంటే తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకుని వెళ్లాలని సూచించారు. ఒంటరిగా, ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు. పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు. పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూసుకోవాలి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని ఏమైనా కొత్త విషయాలు నేర్పించాలని చెప్పారు. తల్లిదండ్రులు వెంబడి తీసుకుని వెళ్లిన పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలని సూచించారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోవడం జరుగుతుందన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజులలో ప్రాజెక్టు వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చేవారు ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రాజెక్టు లోపలికి వెళ్లవద్దని



సూచించారు. ప్రతి శనివారం, ఆదివారం కూడా ప్రాజెక్టు వద్ద పోలీస్ పెట్రోలింగ్ ను ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ప్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలు అలీఖాన్ పల్లి కిష్టాపూర్ ఇందిర నగర్ గ్రామలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజుర అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అధైర్యం చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ఎంపీడీవో మాజీ సిడిసి చైర్మన్ నరసింహరెడ్డి మాజీ ఎంపీపీ మల్లేశం మల్దొడ్డి తుకారాం, రమేష్ శ్రీనివాస్



రెడ్డి, జిత్తు రెడ్డి, బండారి సాయిలు దేవిదాస్, మాల్ శెట్టి, కేశి గోండ, కృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని

**: మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య**



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న భూభారతి సమస్యల్ని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిన సందర్భంగా గ్రామంలో నిర్వహింస్తున్న ఈనెల 20 వరకు రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుంది, అని తెలిపారు భూమి సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకోనే అవకాశం ఉంటుందని తెలిపారు అందుకని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య కోరారు.

## నూతన తాహసిల్దార్ కు సన్మానం చేసిన నాయకులు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండలానికి నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించినా తాహసిల్దారు ఆశాజ్యోతి అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం గ్రామాలలో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది బాధ్యతలు స్వీకరించిన తర్వాత సింగీతం గ్రామంలో బుధవారం నాడు గ్రామంలో మొదటిసారిగా రెవెన్యూ సదస్సుకు హాజరైన నూతన తాహసిల్దార్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మండల మాజీ యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ , మండల కురుమ సంఘం అధ్యక్షుడు రాజు కురుమ, మైనార్టీ నాయకులు రఫిక్ మరియు తదితరులు సన్మానించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగల్ గిద్ద మండలం పీర్య నాయక్ తండకు చెందిన రాథోడ్ రావణ్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 12,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు గురువారం అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అలాగే కంగ్టి మండలం చాప్ట.కే గ్రామానికి చెందిన ముల్గే శివకుమార్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 49,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు గురువారం అందజేసిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ బసప్ప, ప్రశాంత్ సాగర్ రాజేష్ మండల పార్టీ అధ్యక్షులు పండరి, శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన పంటకు సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యానికి నిదర్శనం

### : గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్ మేజర్ న్యూస్ : పొద్దు తిరుగుడుగింజలను పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి రెండు నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడం దురదృష్టకరమని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతు తన పంటను అమ్మి రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు డబ్బులు జమ కాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో తమ పంటను విక్రయించడం ద్వారా మద్దతు ధరను పొందవచ్చు అనుకున్న రైతులు ఇలా సకాలంలో డబ్బులు పడకపోవడం వల్ల తీవ్రమైన మనోవేదనకు గురి అవుతున్నారన్నారు. రైతు వద్ద తాను పండించిన పంట డబ్బులు మాత్రమే ఉంటాయని వ్యవసాయ పనులు ప్రారంభమైనటువంటి ఈ సమయంలో విత్తనాలకు గాని ఎరువులకు గాని సకాలంలో తమకు రావలసిన డబ్బులు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. జిల్లాలో అత్యధిక మంది రైతులు ప్రొద్దు తిరుగుడు పంటను సాగు చేశారని పంటను కొనే సమయంలో అనేక కొర్రీలు పెట్టినప్పటికి,వాటన్నిటినీ అధిగమించి ప్రభుత్వ కేంద్రాల్లో అమ్మిన రైతులకు తమ పంట ప్రతిఫలాన్ని జమ చేయకపోవడం ప్రభుత్వ చేతగానితనమేనని అన్నారు. బడాబడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ఖజానాను ఖాళీ చేస్తున్న ప్రభుత్వ పెద్దలు ఎందుకు రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. అందాల పోటీలు నిర్వహించేందుకు డబ్బులు ఉంటాయి కానీ రైతులు ఆరుగాలం శ్రమించి పండించి తెచ్చిన తమ పంటకు ప్రతిఫలాన్ని అడిగితే మాత్రం డబ్బులు దొరకడం లేదా అని ప్రశ్నించారు.ఒకవైపు వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడం మరోవైపు తమ పిల్లల బడులు కళాశాలలు ప్రారంభం కావడంతో రైతులకు విపరీతమైన ఆర్థిక అవసరాలు ఉంటాయని వెంటనే వారి సొమ్మును జమ చేయాలని కోరారు. పేరుకు మాత్రమే ప్రజా ప్రభుత్వమని రైతు రాజ్యం అని గొప్పలకు పోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతల్లో మాత్రం శూన్య హస్తాలే చూపిస్తుందన్నారు.రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇచ్చి మద్దతుధరకు కొనుగోలు చేస్తాం అని అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే బోనస్ బోగస్ కాగా రైతులు తాము పండించిన పంట డబ్బుల కోసం కూడా ఎదురు చూడాల్సి రావడం శోచనీయమన్నారు.జిల్లాలో దాదాపు 17 కోట్ల రూపాయలు సన్నవర్ పండించిన రైతులకు బకాయిలు రావాల్సి ఉందని వెంటనే రైతుల డబ్బులను వారి అకౌంట్లో జమ చేయాలని లేని పక్షంలో రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి, పాల రమేష్, అహ్మద్, నిజాముద్దిన్, బ్యాగరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : తాసిల్దార్ దేవదాస్




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని పాలెం, కిష్టయ్య పల్లి గ్రామంలో రెవెన్యూ యంత్రాంగం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.తాసిల్దార్ దేవదాస్ బృందం , డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ బృందం పాలెం,కిష్టయ్య పల్లి లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని కిష్టయ్య పల్లి రైతులు నుంచి 55, పాలెం రైతుల నుంచి 2 ఆర్జీలను మొత్తం 57 ఆర్జీలను స్వీకరించారు.అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ... భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించే అవకాశం కల్పిస్తుందన్నారు. రైతులు స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, రెవెన్యూ సిబ్బంది మౌలా లి, స్వప్న, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

# రాంపూర్ ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సేవలు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో ఏఎన్ఎం గౌరీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు బిపి,షుగర్,థైరాయిడ్, పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా గ్రామ ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. గ్రామంలో గ్రామ ప్రజలు ఆరోగ్యవంతులుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్, ఆశవర్కర్ మమత, పుష్ప, రేఖ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా దరఖాస్తు స్వీకరణ




రామాయంపేట మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వానాకాలం 2025 కు గాను రైతు భరోసా పథకం కింద ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి సాయం అందించాలని ఉద్దేశంతో మార్గదర్శకాలు వెలువడినాయి ఈ నేపథ్యంలో గురువారం నుండి రామాయంపేట సహాయ వ్యవసాయ సంచాలకుల రాజ్ నారాయణ ఆధ్వర్యంలో రైతుల నుండి రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 05 జూన్ 2025 తేదీలోపు ప్రభుత్వం జారీ చేసిన సాగు పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులందరూ ఈ పథకానికి అర్హులు ఈ అవకాశం ఈనెల 20వ తారీకు లోపు మాత్రమే కలదు రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా, వివరాలతో పాటుగా దరఖాస్తు ఫారాన్ని తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు గానీ లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో గాని అందజేయాలని రైతులకు సూచించారు ఇంతకుముందు రైతు భరోసా అందుతున్న రైతులు మరల దరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదు మరిన్ని వివరాలకు తమ వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని రైతులను కోరారు రామయంపేట మండల వ్యాప్తంగా సుమారుగా 227 మందికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయడం జరిగిందని వీరు మాత్రమే దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులతో పాటుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# రంగంపేటలో నీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రంగంపేటను కొల్చారం మండల విద్యాధికారి సత్యనారాయణ సందర్శించి విద్యార్థులకు పుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి ,పి.డి శ్రీధర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం సీ ర్ పి లు సాయికుమార్, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతు భరోసా దరఖాస్తు స్వీకరణ



రామాయంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం వానాకాలం 2025 కు గాను రైతు భరోసా పథకం కింద ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి సాయం అందించాలని ఉద్దేశంతో మార్గదర్శకాలు వెలువడినాయి. జూన్ నెల 5 వ తారీఖు 2025 (05/06/2025)లోపు ప్రభుత్వం జారీ చేసిన సాగు పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులందరూ ఈ పథకానికి అర్హులు .ఈ అవకాశం ఈనెల 20వ తారీకు వరకు మాత్రమే కలదు .రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా, వివరాలతో పాటుగా దరఖాస్తు ఫారాన్ని తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలి. ఇంతకుముందు రైతు భరోసా అందుతున్న రైతులు మరల దరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదు . నిజాంపేట మండల వ్యాప్తంగా సుమారుగా 207 మందికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయడం జరిగింది.వీరు మాత్రమే దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది అని వ్యవసాయ అధికారి సోమలింగా రెడ్డి తెలిపారు.

## హై స్కూల్ లో అడ్మిషన్లు ప్రారంభం




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఇంచార్జ్ ప్రధానో ఉపాధ్యాయులు మహేందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫామ్,ను అందజేశామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,రమేష్ చారి దేవయ్య, వెంకటస్వామి, విట్టల్,ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ గృహాలు

## - మండల వ్యాప్తంగా317 ఇందిరమ్మ గృహాలు





కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం కృష్ణాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహ పథకా న్ని లాంచనంగా ప్రారంభించారునిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇండ్ల పథకం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు గురువారం నుంచి కొల్చారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి లబ్ధిదారులకి అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ కమిటీల ద్వారా గ్రామ పంచాయతి సెక్రెటరీ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్స్ పంపిణి చేయడం జరుగుతుంది. మండల వ్యాప్తంగా సుమారుగా 317 ఇండ్లు మంజూరు కాగా అందులో కొన్ని సాంకేతిక కారణాలవల్ల రానందున తిరిగి మళ్లీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింపజేసి మిగిలిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరుకు కృషి చేస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా పాల్గొని విజయవంతంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించడం జరుగుతుంది. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కొల్చారం మండలం పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కొల్చారం మండలానికి మంజూరైన ఇండ్లు సరిపోవని నర్సాపూర్ఇన్చార్జి ఆవుల రాగిరెడ్డికి తెలపడంతో మరికొన్ని ఇండ్లు మంజూరు కృషిచేస్తానని రాజిరెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని ప్రతి గ్రామ నిరుపేద కుటుంబాలు సద్వినియం చేసుకొని ఇంద్రమ్మ రాజ్యమే లక్ష్యంగా ప్రజాపాలన నడుస్తున్న సమయంలో ప్రతి పక్షాలకు కూడా గౌరవప్రదమైన లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ పంచాయతీ సెక్రటరీ మమత ఇందిరమ్మ కమిటీ సభ్యులు నవీన్ జ్యోతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

## - తహసిల్దార్ సరస్వతి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భూభారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని తహసిల్దార్ సరస్వతి రైతులకు సూచించారు. సదాశివపేట మండలంలోని బొబ్బిలిగామా గ్రామంలో గురువారం నాడు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. రైతుల నుంచి రెవెన్యూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పోటీకి భాజపా నేతలు

## - బిజెపికి ఆదరణ పెరగడంతో నాయకుల్లో చిగురిస్తున్న ఆశలు

కొండాపూర్ మేజర్ న్యూస్ : లోకసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఎంపీగా గెలవడంతో కొండాపూర్ మండల పరిధిలో ఎన్నడు లేని విధంగా బిజెపి పార్టీకి ప్రజలు ఓటు వేయడంతో మండల నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికలపై ఆశలు చిగురిస్తున్నాయి. జెడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచుల ఎన్నికలకు ఆశావాహులు పోటీకి సిద్ధమవుతున్నరు. జెడ్పిటిసి జనరల్ వస్తే పార్టీ సీనియర్ నాయకుడు హనుమంత్ రెడ్డి పోటీకి సిద్ధంగా ఉన్నారు. 1989 నుండి పార్టీలో ఉంటూ పార్టీకి సేవ చేస్తున్నారు గుంతపల్లి గ్రామానికి ఒకసారి సర్పంచ్ గా పనిచేశారు. ఒకసారి ఎంపీటీసీగా కూడా పోటీ చేశారు. గత జడ్పిటిసి ఎన్నికలు బిజెపి తరపున పోటీ చేశారు. పార్టీ ఏది ఆదేశిస్తే అది పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎవరు పోటీకి ముందు రాకపోయినా తాను ఏ ఎన్నికల్లోనైనా పోటీ చేసి పార్టీ కోసం పని చేశారు ఈసారి జెడ్పిటిసి జనరల్ వస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మాజీ ఎంపిపి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే తన కుమారుని జెడ్పిటిసిగా పోటీ చేయించాలనె ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ వస్తే మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లేశం యాదవ్ పోటీ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన ఆకుల సాయికుమార్ పోటీకి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసినీ సమాచార గతంలో పార్టీ ప్రెసిడెంట్ గా పని చేసిన అనుభవం యువకునిగా పార్టీ కార్యక్రమాలలో ఉత్సాహంగా పనిచేస్తున్నాడు. ఎస్సీ రిజర్వేషన్ వస్తే కొండాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎల్లయ్య పోటీకి సిద్ధమయ్యారు. గతంలో మండల పార్టీ అధ్యక్షునిగా ప్రస్తుతం జిల్లా కార్యవర్గ సభ్యునిగా పార్టీ కోసం నిరంతరం సైనికునిగా పనిచ పని చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బి ఆర్ఎస్ పార్టీలను తట్టుకొని ఏ మేరకు పోటీని ఇస్తారో చూడాలి.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం చైర్మన్ సడాకుల కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఏప్రిల్, మే మాసంలో ని ఆదాయ, వ్యయం ల గురించి చర్చించడం జరిగింది. అలాగే వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున సదాశివపేట మండలంలో పశు వైద్యశాల క్యాంపు ఏర్పాటు గురించి తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పట్లోళ్ల శివకుమార్, చిరంజీవి, మధుకర్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, యూసుఫ్, నరేందర్ గౌడ్, కళావతి, సోమ్లా, కొత్త లక్ష్మణ్, కుమార్, కొమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేత

## - మండల విద్యాధికారి, ఎన్.శంకర్




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : గురువారం నాడు సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ లో గల ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల, ఎల్లారం ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాంలను అందించడం జరిగిందని, ప్రభుత్వం ఆదేశం ప్రకారం మండలంలోని ప్రతి పాఠశాలలు వేసవి సెలవుల తర్వాత, పునః ప్రారంభమైన రోజే ప్రతి విద్యార్థికి యూనిఫాం, నోటు పుస్తకాలు మరియు పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందజేయడం జరిగిందని, ఈ సదావకాశం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే ఉంటుందని, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎం లు నాగరాణి, బస్వరాజ్, ఏఏపిసి చైర్ పర్సన్లు అమృతమ్మ, శ్రీదేవీ, సిఆర్పిలు మల్లేశం, రాజేశ్వర్, టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలలు ప్రారంభమైన శుభవేళ... జి.డి.ఆర్ పాఠశాలలో వినూత్న కార్యక్రమం

**- పాఠశాల వ్యవస్థాపకులు నర్సింహ రెడ్డి విజయలక్ష్మి - పాఠశాలలో పిల్లల చేత తల్లిదండ్రులకు పాదపూజ**

**- పిల్లలను గులాబి పువ్వులతో ఆశీర్వదించిన తల్లిదండ్రులు - నూతనంగా ఏర్పాటు చేసిన ఆటస్థలం ప్రారంభించినారు**

గజ్వేల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర మంతటా పాఠశాలలు ప్రారంభమైన శుభవేళ గజ్వేల్ జి.డి.ఆర్ పాఠశాల యాజమాన్యం వినూత్న కార్యక్రమానికి తెర లేపింది. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని జి.డి.ఆర్ పాఠశాలలో మొదటిరోజు పిల్లలతో పాటు తల్లిదండ్రులను కూడా పిలిపించి, పిల్లలచే తల్లిదండ్రులకు పాదపూజ చేయంచి, గులాబి రెక్కలు పిల్లల నెత్తిన చల్లించి ఆశీర్వాదాలు ఇప్పించిన పాఠశాల వ్యవస్థాపకులు నర్సింహ రెడ్డి విజయలక్ష్మి.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆనందం ఐశ్వర్యం తృప్తి భోగం యోగం అంతా బిడ్డలా క్షేమంలోనే ఉ న్నాయని పెంపకంలో తేడాలుండొచ్చు కాని తల్లిదండ్రుల మమకారంలో వివక్షకు తావు ఉండదని తల్లిదండ్రుల దృష్టి బిడ్డలకు వెలుగుదారి పరుస్తుందని తల్లిదండ్రుల సంకల్పం బిడ్డలకు శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ మాట్లాడుతూ.. అమ్మ ప్రాణం పోసి రూపమిస్తే ఆరూపాన్ని తీర్చిదిద్ది వ్యక్తిత్వమిచ్చే శక్తి నాన్నకున్నదని చెప్పారు. అమృతం



దొరికితే పంచుకునేవాళ్ళు దేవతలైతే అదే అమృతం దొరికితే పిల్లలకు పెట్టేవాళ్ళు అమ్మానాన్నలని అన్నారు. తల్లిదండ్రులను అగౌరవపరచే ఈ సమాజంలో ఇలాంటి కార్యక్రమం వల్ల చిన్నప్పటి నుండి పిల్లల్లో తల్లిదండ్రులన్న దైవ సన్నిభులు అనే భావన ఏర్పడుతుందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆటస్థలాన్ని విజయలక్ష్మి నరసింహా రెడ్డి దంపతులు రిబ్బెన్ కట్ చేసి ప్రాంభించారు. ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి శిల్పరెడ్డి, కరెస్పాండంట్ మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చదువుతో పాటు కళలు, సంస్కృతీ సంప్రదాయాలు, వినయం, విజ్ఞానము, విచక్షణతో కూడిన చదువు జి.డి.ఆర్ పాఠశాలలో నేర్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోషకులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న

## : ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోల్ల సంజీవరెడ్డి ముందుగా హైదరాబాద్ బాచేపల్లి గ్రామ వాస్తవ్యులు జక్కుల యాదగిరి సౌజన్యంతో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారమూలచే 3,00000 రూపాయలతో విలువైన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నేను కూడా ఈ పాఠశాల లోనే 5వ తరగతి వరకు ఇక్కడే





విద్యను అభ్యసించానని ఈ పాఠశాలకు నాకు ఎంతో విడదీయలేని బంధం ఉందని ఈ పాఠశాలలో నాకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయని ఎమ్మెల్యే విద్యార్థులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేశారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అందుకు అనుగుణంగానే పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థుల యొక్క నోటు పుస్తకాలను మరియు విద్యార్థుల యొక్క యూనిఫాం లను పాఠశాల ప్రారంభం అయిన మొదటి రోజే విద్యారులకు అందిస్తున్నాం గత బిఆర్ఎస్ అధికారంలో ఉన్న 10సంవత్సరాలుగా పాఠశాలలు ప్రారంభం అయిన ఒక నెల అయిన సరే పాఠశాలలకు పుస్తకాలు కానీ యూనిఫాం లను కానీ అందించే వారు కాదని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికఆహారాన్ని అందించాలని ఉద్దేశం తో మధ్యాహ్నం భోజనంలో మంచి ఆహారాన్ని అందిస్తున్నాం అని అలగే 10వ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ లను కూడా అందివ్వడం జరుగుతుందని వారు అన్నారు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇంత మంచి పనులను చేపడుతుంది కావున విద్యార్థులు కూడా మంచిగా చదివి గొప్ప స్థాయికి ఎదగాలని విద్యను నేర్పిన గురువులకు మరియు మీ తల్లి తండ్రులకు మంచి పేరును తీసుకొనిరావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు అనంతరం పాఠశాల యొక్క విద్యార్థులు ప్రతి తరగతి యొక్క విద్యార్థులకు



మొదటి మరియు రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు పాఠశాల తరపున కొంత మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి మండల ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జోగిపేటలో విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు పంపిణీ



*జె పి టి-4, విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్*

అందోల్ మేజర్ న్యూస్: జోగిపేటలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందించిన ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లను ప్రధానోపాధ్యాయులు ఎన్.నరేష్ కుమార్ అందచేశారు. గురువారం స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన అందించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ...6 నుండి 10 తరగతుల వరకు 90% వరకు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ మీడియం పాఠ్యపుస్తకాలు పాఠశాలకు వచ్చాయని, 6, 7 తరగతులకు 06 చొప్పున, 8 వ తరగతికి 07, 9,10 తరగతులకు 14 చొప్పున నోట్ బుక్స్ పంపిణీ గావించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.మాణయ్య, త్రినాథ్, మంజ్యానాయక్, సుభద్రాంగిదేవి, కె.రాములు, శేఖ్ అహ్మద్ అలీ, జి.అనిల్ కుమార్, ఎస్.నరోత్తమ్ కుమార్, ఎ.చంద్రశేఖర్, బి.రవికుమార్, ఎ.లక్ష్మణ్, రమేశ్ కుమార్, రజనీకాంత్, ఎస్.చంద్రశేఖర్, హన్మంత్ రాజ్, వి.బి.శ్రీనివాస్, అమృత, నిరీక్షణ, వెంకటేశం, సరితాకుమారి, మంజుల, మజీద్, రేణుకా బాయి, సి ఆర్ పి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్న సర్కార్

### - డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ బడుల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం వర్గల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంఈఓ సునీతతో కలిసి పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ తదితర అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.. గ్రామీణ విద్యార్థులే చక్కటి ప్రతిభ చాటుతూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటుండగా, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యనందిస్తూ గురువులు వారిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కార%శీ%పై దృష్టి సారిస్తూ అవసరమైన నిధులు కేటాయిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సర్కార్ చర్యలు తీసుకుంటూ ఖాళీ పోస్టుల భర్తీపై చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కార్పొరేట్ మోజులో పడి విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవద్దని, అయితే ప్రభుత్వ బడుల్లో సైతం ఉపాధ్యాయులు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 17వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండలం, షాహెద్ నగర్ గట్టుపల్లి, గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ,వల్లూరి క్రాంతి



వట్టుపల్లి, సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని షాహిద్నగర్ ,గట్టుపల్లి ,గ్రామాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం నాడు సందర్శించినారు. బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ! 14 సంవత్సరాల లోపటి పిల్లలు ప్రభుత్వ పాఠశాల లోపలనే చదవాలని , అనుభవం గలఅధ్యాపకుల చేత విద్యాబోధన జరుగుతుందని ,ఉచితంగా రెండు డ్రెస్సులు ఇస్తారని ,మధ్యాహ్న భోజన పథకం అమలుపరుస్తారని, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తారని అన్నారు. భూభారతిలో భాగంగా ,ఐదు జిల్లాలలో ఐదు గ్రామాల పైలెట్ ప్రాజెక్టు కింద భూముల సర్వే నిర్వహిస్తున్నారు .మన సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలంలోని షాహెద్ నగర్ ,గట్టుపల్లి ,గ్రామంలో సర్వే పనులు జరుగుతున్న సందర్భంగా, గత పది సంవత్సరాల నుండి మూతపడిన ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభము, ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ, త్రాగునీటి కొరకు బోరు బావి, మొదలగు కార్యక్రమాలలో ప్రారంభించడానికి విచ్చేసిన .కలెక్టర్ క్రాంతి మేడంకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికినారు .గ్రామంలో గల భూ సమస్యలు ,అంగన్వాడి భవనము, పాఠశాల భవనము, గ్రామ పంచాయతీ భవనం ,నిర్మించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరినారు. నీటి సమస్య తీర్చాలన్నారు .ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ,ఆర్డీవో, ఎంఆర్ఓ శ్రీనివాసరావు ,డిప్యూటీ ఎమ్మార్వో చంద్రశేఖర్, ఎంపీడీవో అంజయ్య, ఎంఈఓ గోవింద్ రెడ్డి, ఏవో శ్రీనివాస్ రెడ్డి ,సెక్రటరీ విజయలక్ష్మి,ఎక్స్ సర్పంచ్ జీ రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు ,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి, అధికారులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంట్లో సీబీఐ దాడులు

**- రూ.2.17 కోట్లకు పైగా అక్రమ ఆస్తులుగా ధ్రువీకరణ**

**- మొత్తం 338 డాక్యుమెంట్లు స్వాధీనం**

**- మూడు చోట్ల దాడులు - విచారణ కొనసాగుతోంది**

కంది, మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా కంది మండలం పరిధిలోని ఆయుధ కర్మాగారంలో (ఓడీఎఫ్) పని చేసిన రిటైర్డ్ అధికారి ఇంటిపై సీబీఐ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ సోమవారం రాత్రి ఓడీఎఫ్ క్వార్టర్స్‌లో నివాసముంటున్న మాశెట్టి గోపాల్ ఇంట్లో సీబీఐ అధికారులు సోదాలు చేశారు. ఆయుధ కర్మాగారంలో స్టోర్స్ ఇన్‌చార్జ్‌గా పని చేసిన గోపాల్, రెండు సంవత్సరాల క్రితమే పదవీ విరమణ పొందాడు.

2010 నుంచి 2024 మధ్యకాలంలో అవినీతిమార్గంలో రూ.2.17 కోట్లకు పైగా ఆస్తులు కూడబెట్టినట్లు అధికారులు ధ్రువీకరించారు. గోపాల్‌కు చెందిన ఇతర ముగ్గురు సన్నిహితుల వద్ద కూడా దాడులు జరిపారు. మొత్తం 338 అక్రమ ఆస్తుల డాక్యుమెంట్లు సీజ్ చేసినట్లు తెలిసింది ప్రస్తుతం గోపాల్ అమెరికాలో ఉంటున్నట్టు సమాచారం. అతని భార్య అరుణ ఇంట్లో ఉన్న సమయంలోనే ఈ సోదాలు నిర్వహించినట్లు సమాచారం. గోపాల్ చేతిలో మోసపోయిన అమిత్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకే ఈ దాడులు జరిగినట్టు చెబుతున్నారు.

**వదంతులు హల్‌చల్** గోపాల్ ఉద్యోగ కాలంలో నుంచే రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాల్లో నిమగ్నమై వందల కోట్ల ఆస్తులు కూడబెట్టినట్లు స్థానికులు అంటున్నారు. ఒక్కసారిగా రాత్రివేళ జరిగిన సీబీఐ దాడులతో ఓడీఎఫ్ ఉద్యోగుల్లో గందరగోళం నెలకొంది.ప్రస్తుతం గోపాల్, అతని భార్య అరుణపై హైదరాబాద్‌లోని ఏసీబీ పోలీస్ కార్యాలయంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు అధికారులు వెల్లడించారు. తదుపరి చర్యలపై త్వరలో వివరాలు వెల్లడిస్తామని సీబీఐ ప్రకటించింది.

